# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 28, సెప్టెంబర్ 2025


## చిరుతపులి దాడిలో లేగదూడ మృతి

పెంచికల్ పేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పెంచికల్ పేట్ ఫారెస్ట్ రేంజ్ పోతేపల్లి బీట్ ఎర్రగుంట గ్రామ అటవీ ప్రాంత పరిధిలో చిరుతపులి దాడిలో లేగదూడ మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగుంట గ్రామానికి చెందిన నైతం మోనికకు చెందిన పశువులు గురువారం మేతకోసమై అటవీ ప్రాంతంలోకి వెళ్లగా ఒక లేగదూడ మాత్రం తిరిగి రాలేదు. శనివారం అటవీ ప్రాంతంలో గస్తీ చేస్తున్న ఫారెస్ట్ సిబ్బందికి ఎర్రగుంట అటవీ ప్రాంతంలో చిరుత పులి పాదముద్రలు కనిపించాయి. వాటిని ట్రాకింగ్ చేస్తూ కొంత దూరం వెళ్లగా లేగ దూడ మృతుదేహం కనిపించగా మండల పశువైద్య అధికారి రాకేష్‌కు సమాచారం అందించగా అటవీ సిబ్బంది సమక్షంలో లేగ దూడ మృతుదేహాన్ని పరిశీలించి చిరుత పులి దాడిలో మృతి చెందినట్లుగా గుర్తించడం జరిగిందని ఫారెస్ట్ మిగతా 2లో..



## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

✻ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎంపిటిసి/ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు అప్పగించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి విధులు నిర్వర్తించాలని, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ మిగతా 2లో..

## జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

✻ జిల్లా ఏస్పీ జానకి షర్మిల

సారంగాపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటైన ఆడెల్లి పోచమ్మ దేవస్థానంలో ప్రతీ ఏటా జరిగే గంగనీళ్ల జాతరకు ఈసారి కూడా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. కావున ఎటువంటి అవాంఛనీయ మిగతా 2లో..



## వ్యవసాయ సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అవసరం మేరకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం ఇస్లాంపుర ప్రాంతంలో గల మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయం, రాజీవ్ నగర్ ప్రాంతంలోని గోదాములను ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులు అవసరం మేరకు తీసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో యూరియా పక్కదారి పట్టకుండా నిరంతరం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవిత చరిత్రను భావితరాలకు అందించాలి

✻ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

దేశం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు మిగతా 2లో..



## చిరుతపులి దాడిలో లేగదూడ మృతి

*(మొదటిపేజీ తరువాయి)*

అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చిరుతపులి ఇతర అటవీ వన్యమృగాలు సంచరిస్తున్న నేపథ్యంలో అటవీ ప్రాంత సమీప గ్రామాల ప్రజలు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి సమాచారం ఉన్న ఫారెస్ట్ సిబ్బందికి తెలియాజేయాలని తెలిపారు.

### జడ్పీటీసి, ఎంపీపీ స్థానాల కొరకు

## రిజర్వేషన్ల కేటాయింపు

*(మొదటిపేజీ తరువాయి)*

రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బీసీ రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జడ్పీటీసి కొరకు 2 ఎస్టీ, 4 ఎస్సీ, 7 బీసీ, 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎంపీపీ కొరకు 2 ఎస్టీ, 4 ఎస్సీ, 7 బీసీ, 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవిత చరిత్రను భావితరాలకు అందించాలి

*(మొదటిపేజీ తరువాయి)*

కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, పద్మశాలి సేవా సంఘం, బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ జిల్లా వాసి కావడం గర్వకారణమని తెలిపారు. తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవా లక్ష్మి మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ నియోజకవర్గానికి తొలి శాసనసభ్యులుగా పనిచేశారని, తెలంగాణ సాధనలో ఉద్యమించారని అన్నారు. కొండా లక్ష్ముుుుమణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు, కార్యదర్శి గడదాసు మల్లయ్య, బిసి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

*(మొదటిపేజీ తరువాయి)*

ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి దశలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి ఘాట్ వద్ద వరద నీరు అధికంగా ఉండటంతో బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తుల్తు ఆ ప్రాంతానికి చేరకుండా చూడాలని సూచించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, ఆలయ పరిసరాలలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలు పెట్రోలింగ్ వాహనాలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి భద్రత పర్యవేక్షణ జరపాలి. అభరణాలు తరలించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణను వానాల పార్కింగ్ కల్పించి అత్యవసర వైద్య సేవలను అందించాలి అని, మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారని గ్రహించి శివంగి మహిళా బృందాన్ని ప్రత్యేకంగా నియమించారు. భక్తులు అనుమానస్పద వ్యక్తులను గమనించి వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరినారు. ఈ సమావేశంలో ఎస్పీ రాజేష్ మీనన్, సిఐలు మల్లేష్ రవీందర్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, సాయికుమార్, సమ్మయ్య, ఎస్సైలు కానిస్టేబుల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన సారంపల్లి పోషన్న అనారోగ్య కారణాలతో ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరు అయినా 16000 రూపాయల చెక్కును ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమములో పోతేపల్లి మాజీ సర్పంచ్ దాసరి చంద్రమోళి కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల రాజన్న శంకర్ గౌడ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**




నేటి పోటీ ప్రపంచంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతికతకు అనుగుణంగా వృత్తి విద్య కోర్సులు అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై. రమేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంచిర్యాల, నస్పూర్, జన్నారం, మందమర్రి ప్రాంతాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులోని సీట్లను 100 శాతం అడ్మిషన్లు పూర్తి చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో రోబోట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతిక రంగాలకు సంబంధించి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఈ క్రమంలో రానున్న కాలానికి అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను అందించి యువతకు ఉపాధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మ్యాన్ పవర్ పెంపొందించడం జరుగుతుందని, అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఐ.టి.ఐ., డిప్లొమా కోర్సులను అధునాతనంగా అభివృద్ధి చేసి అందించడం జరుగుతుందని, 2047 నాటికి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వీస్ సెక్టార్, ప్రోడక్టివిటీ, ఉద్యోగాలు, ఉపాధి దిశగా ఇంజనీరింగ్, టెక్నికల్ సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైన సేవలు అందించేందుకు అధునాతన సాంకేతికతతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపాదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయింపు

**మందమర్రి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్‌లో శనివారం రోజున సింగరేణి ఎన్సిడబ్ల్యుఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి మరియు శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియా లకు 124 క్వాటర్స్ ప్రకటించగా, 234 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రకారం 43 మంది ఎన్.సి.డబ్ల్యు.ఎ మందమర్రి మరియు శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, సీనియర్ పి.ఓ కార్తీక్, మేనేజ్మెంట్ ట్రైని శ్యామ్, రాజలింగు (ఒ.ఎస్) పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో రావణాసుర వదను నిలిపివేయాలి

### ఎమ్మెల్యే వినోద్‌కు వినతి పత్రం ఇచ్చిన ఉమ్మడి దళిత సంఘాల నాయకులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి దళిసంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలోబెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి బెల్లంపల్లి పట్టణంలోజరుగుతున్న రావణాసుర వదను ఆపాలని అది కేవలం బిజెపి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన హిందూ ఉత్సవ కమిటీ పేర్లతో వ్యాపారుల దగ్గర, రాజకీయ నాయకుల దగ్గర అక్రమ వసూల్లకుపాల్పడుతున్నారు. మూల వాసి ద్రావిడ రాజ్యాల చక్రవర్తి దశగ్రీవుడు లంకేశ్వరుడుని రావణ దహనాన్ని చేస్తూ పైశాచికానందం పొందుతూ మా ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారు మరియువాయు కాలుష్యము ధ్వని కాలుష్యము వలన ప్రజారోగ్యము దెబ్బతింటుందనిపేర్కొన్నారు. ప్రతి పండగలు మతసామరస్యంతో ఎలాంటి విభేదాలు లేకుండా అన్నదమ్ముల్లాగా జరుపుకోవాలనిపాలపిట్టను చూసి జమ్మి చెట్టుకు మొక్కి అలై బలై తీసుకునే సాంప్రదాయాలనుపాటించాలని, ఇట్టి రావణాసుర వధకుఅనుమతులు ఇవ్వ వద్దని ఎమ్మెల్యే కువినతి పత్రం ఇచ్చిన ఉమ్మడి దళిసంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శిగోమాస రాజం, ముఖ్య సలహాదారులు ఉంద్రాల్ల మల్లయ్య, బత్తుల రాజలింగు, ఉపాధ్యక్షులు ఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య, కారేంగుల మల్లేష్, అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్, కాలేపల్లి నవీన్, గౌరవ సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు, నంది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





## రెండో వార్డ్‌లో వైద్య శిబిరం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డ్ తిలక్‌నగర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ అధ్యక్షతన, డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో ఈ శిబిరం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణ శిబిరాలకు మున్సిపాలిటీ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెరిగిందని వెల్లడించారు. డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ రెండు వారాలకుపైగా దగ్గు ఉంటే క్షయవ్యాధి అనుమానం చేసుకోవాలని సూచించారు. ఉచిత పరీక్షలు, చికిత్సతో పాటు నెలకు వెయ్యి రూపాయల పోషణ భత్యం అందిస్తోందని తెలిపారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఎక్స్‌రే అవసరమని భావించినవారిని మంచిర్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్ హాజరయ్యారు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో, కాలనీలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీటి వల్ల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కలు రోడ్ల పైన తిరుగుతూ మహిళలు, చిన్నారులు, ద్విచక్ర వాహనాలను వెంబడించి భయాందోళనలకు గురి చేస్తున్నాయి. రాత్రి సమయంలో అయితే పాదాచారూలపై దాడులకు పాల్పడుతున్నాయి. వీధి కుక్కల వల్ల చిన్నారులకు పశువులకు గాయాల పాలైన అధికారులు చర్యలు తీసుకోవట్లేదని మండల వాసుల విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తర్వాత మాత్రం ఇలాంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని యువకులు పలుమార్లు అధికారులకు వినతి పత్రం అందజేశారు.



# ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్‌డిఓ శ్రీనివాస్ రావుతో కలిసి మంచిర్యాల డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ రిజర్వేషన్లకు కేటాయింపు జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 2 ఎస్టీ, 3 ఎస్సీ, 4 బీసీ, 2 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 2 ఎస్టీ, 11 ఎస్సీ, 12 బీసీ, 5 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 11 ఎస్టీ, 4 ఎస్సీ, 9 బీసీ, 6 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 4 ఎస్టీ, 3 ఎస్సీ, 3 బీసీ, 2 జనరల్ స్థానాలు, జైపూర్ మండలంలో 1 ఎస్టీ, 8 ఎస్సీ, 8 బీసీ, 3 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 9 ఎస్టీ, 6 ఎస్సీ, 10 బీసీ, 4 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 3 ఎస్టీ, 12 ఎస్సీ, 12 బీసీ, 4 జనరల్ స్థానాలు, లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్టీ, 4 ఎస్సీ, 7 బీసీ, 5 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 2 ఎస్టీ, 3 ఎస్సీ, 4 బీసీ, 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.టి.సి. స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 1 ఎస్టీ, 1 ఎస్సీ, 2 బీసీ, 1 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 1 ఎస్టీ, 3



ఎస్సీ, 4 బీసీ, 1 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 1 ఎస్టీ, 3 ఎస్సీ, 6 బీసీ, 4 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 1 ఎస్టీ, 2 ఎస్సీ, 3 బీసీ స్థానాలు, జైపూర్ మండలంలో 4 ఎస్సీ, 4 బీసీ, 2 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 2 ఎస్టీ, 4 ఎస్సీ, 6 బిసి, 3 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 1 ఎస్టీ, 3 ఎస్సీ, 4 బిసి, 1 జనరల్ స్థానాలు, లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్సీ, 3 బీసీ, 3 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 1 ఎస్టీ, 1 ఎస్సీ, 2 బిసి, 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని, నిబంధనల ప్రకారం మహిళలకు స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 24, 25వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం రోజున రడగంబాల బస్తీ, అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్నం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, టౌన్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, నాయకులు కంకటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రోడ్డ శారద మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

కెరమెరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతిని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సంతోష్ కుమార్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సర్కార్ కోసం చివరి శ్వాస వరకు తపించిన వ్యక్తి బాపూజీ అన్నారు. రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదిలేశారని కొని ఆడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ సేవంత, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, సిబ్బంది అక్బర్ సాబ్, విశ్వాస్, శ్యామ్ రావు, మారతి, రాజు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ట్రైనింగ్ నోడల్ అధికారి శంకర్‌లతో కలిసి స్టేజ్ 1 రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్టేజ్ 1 స్థాయిలో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా అంశాలు ఉంటాయని, స్టేజ్ 2 స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాలు ఉంటాయని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని, నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం 2వ విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల రిజర్వేషన్లు పూర్తి

బెజ్జూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యుల మహిళా రిజర్వేషన్ల ప్రక్రియను నిర్వహించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ వార్డు సభ్యుల రిజర్వేషన్లను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. కేటగిరీల వారీగా 50 శాతానికి మించకుండా మహిళా రిజర్వేషన్లను కేటాయించినట్లు వారు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు.



## భగత్‌సింగ్ 148వ జయంతి వేడుకలు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ముందు ఉన్న మహనీయుల విగ్రహాల దగ్గర (సావిత్రిబాయిపూలే ఎడ్యుకేషనల్ సెంటర్) వీర కిశోరం స్వాతంత్ర ఉద్యమకారుడు భగత్ సింగ్ 148వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదుపరి నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ స్వతంత్రం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమేకాదు, సంపూర్ణ స్వాతంత్రం సాధించినప్పుడే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం లభిస్తుంది అని భగత్ సింగ్ ఆనాడే చెప్పారని, అతని ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొడిసెల శ్రీహరి అధ్యక్షులు, రంగ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి, అక్కు కృష్ణ ఉపాధ్యక్షులు, గొడిసెల చంద్రమౌళి ప్రచార కార్యదర్శి, ఉండ్రాళ రవి కార్యదర్శి, జంగం డాక్టర్ ఎంజల కుమార్ పాల్గొన్నారు.

## రూ. 32.70 లక్షలతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

సారంగాపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్ పై లైట్ల పునరుద్ధరణ పనులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. రూ. 32.70 లక్షలతో ఏర్పాటుచేసిన లైట్ల పునరుద్ధరణ పనులను ప్రారంభించారు.



అనంతరం ప్రాజెక్ట్‌లో నీటి ఇన్ఫ్, ఔట్ ఫ్లో తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీజేపీ నాయకులు కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చివేత

బోథ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని పొచ్చెర ఎక్స్ రోడ్డు నుండి సోనాల గ్రామం వరకు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అయితే ఈ రోడ్డు మార్గం గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలను కొనసాగిస్తుంటాయి. ఇటీవలే బెంగుళూరు నుండి మహారాష్ట్ర కు వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. అయితే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా శనివారం కౌట బి గ్రామానికి చెందిన వివేకానంద యూత్ సభ్యులు గుంతలు పూడ్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మార్గం గుండా రాకపోకలను కొనసాగించే వాహనదారులు యూత్ సభ్యుల పాట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### నిషేధిత గంజాయి సాగు, వినియోగం, రవాణా చేస్తే

# చట్టరీత్యా చర్యలు తప్పవు

★ **జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్**

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గంజాయి లాంటి నిషేధిత ద్రవ్యాల సాగు,వినియోగం, రవాణా చేస్తే అట్టివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని కుమ్రం భీం జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. శనివారం జైనూర్ మండలం, జడుగూడ - ధాబోలీ గ్రామ శివారులో అక్రమంగా గంజాయి పంట సాగు చేస్తున్న ఒకరిని పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం, ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... జైనూర్ మండలం ధాబోలీ గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్ అను వ్యక్తి తన వ్యవసాయ భూమిలో 10 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించినట్లు తెలిపారు. అనంతరం పట్టుబడిన నిందితుడిని, గంజాయి మొక్కలను జైనూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రవికుమార్, లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాల సాగు, వినియోగం, రవాణా, విక్రయం వంటి చట్టవ్యతిరేక చర్యలు నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా లేదా 8712670551 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. వివరాలు తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ టాస్క్ నందు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్ రమేష్ సంజీవ్ దేవేందర్‌లు పాల్గొన్నారు.



## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, క్రైమ్, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, సిసి కెమెరాలను పనితీరు శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ లను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి మహిళా సిబ్బందితో మాట్లాడి బాధితులు వచ్చినప్పుడు వారితో ఏ విధంగా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. రౌడీషీటర్, హిస్టరీ షీటర్ వ్యక్తుల మీద నిఘా ఉంచాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని, దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు, దసరా పండుగ సందర్భంగా నిరంతరం పెట్రోలింగ్ పక్కగా నిర్వహించాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాల శుభ్రత, స్టేషన్ రికార్డులు, సిబ్బంది విధులు, పెట్రోలింగ్‌పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు పతకాల విజేతలను అభినందించిన జిఎం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



సింగరేణి కంపనీ స్థాయిలో బంగారు పతకాలు సాధించి కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి శనివారం గోలేటి జిఎం కార్యాలయంలో అభినందించారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా ఇటీవలే భూపాలపల్లిలో జరిగిన కంపనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో బెల్లంపల్లి ఏరియా మహిళా ఉద్యోగులు అనురాధ పవర్ లిఫ్టింగ్ 57 కేజీ విభాగంలో కొట్నక మమత 47 కిలోల విభాగంలో బంగారు పతకాలు సాధించగా, పురుషుల బాడీ బిల్డింగ్ విభాగంలో మొగిలి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం అందుకున్నాడు.కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన నేపథ్యంలో జిఎం వారిని ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు, ట్రోఫీలను బహూకరించి క్రీడా పరికరాలు అందించారు. కోల్ ఇండియా స్థాయిలో రాణించి బెల్లంపల్లి ఏరియా, సింగరేణి సంస్థకు దేశ వ్యాప్త కీర్తిని మరింతగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు మారం శ్రీనివాస్, డీజీఎం (ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహరా, డీజీఎం సివిల్ ఎస్.కె మదీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. వీరన్న, పర్సనల్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, మేనేజర్ మహేష్, స్పోర్ట్స్ సమన్వయ కర్త అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే గడ్డం వినోద్**

బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మహిళలను ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెఘా వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనిత తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మహిళల్లో ఎక్కువమంది రక్త హీనత తో బాధపడేవారు ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల్లో నెలకొన్న అన్నిరకాల వ్యాధులకు ఈ వైద్య శిబిరంలో వైద్య చికిత్సలు అందిస్తారని, మహిళలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రక్త హీనతతో బాధపడుతున్న మహిళలు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకొని ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ముచర్ల మల్లయ్య, జిల్లా సీనియర్ నాయకుడు మునిమంద రమేష్, బెల్లంపల్లి డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా వైద్య విధాన పరిషత్ కో ఆర్డి నేటర్ డాక్టర్ కోటేశ్వర్లు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి రవికుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, డీపీఓ ప్రశాంతి, వైద్యులు ఇవాంజలి, శబ్బీర్ అహ్మద్, సుచరిత, పద్మ, కిరణ్ కుమారి, కృపా బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

బోథ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తెలంగాణ చరిత్రలో తొలి నాయకుడు, మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన రాజకీయవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు మండలంలోని దన్నూర్ బి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యుడు అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాపుజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన

కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని విలేజ్ నెంబర్ 6 గ్రామంలో శనివారం పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈస్గాం ఎస్.ఐ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, బాల్య వివాహాల అపాయం, సైబర్ క్రైమ్స్ నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలు, ఇతర సామాజిక సమస్యలపై గ్రామస్తులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన సరఫరా చేసిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ కళాజాత బృందం పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ప్రదర్శనలు నిర్వహించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు,ఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి గ్రామస్తులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## గంగనీళ్ల జాతర ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**- స్వయంగా అమ్మవారి ఆభరణాలు ఎత్తుకున్న ఎమ్మెల్యే**

సారంగాపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలో అడెల్లి మహాపోచమ్మ ఆలయం నుండి గంగనీళ్ల జాతరను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆభరణాలను ఎత్తుకొని స్వయంగా పాద యాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు నరేష్,మండల బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.